# ఇలాంటివారినేమనాలి?



## కందుకూరి వెంకట మహాలక్ష్మి

లావణ్య లేచిపోయిందిట. ఊరు, వాడా ఇదే కబురు. ఒకరి నుంచి మరొకరికి పాకి ఊరంతా గుప్‌మంది. ఎవరి నోట విన్నా యిదే కబురు. అది ప్రచారం చేసింది లావణ్య సవతి తల్లే.

"అదేమిటయ్యా! నీ కూతురలా చేసింది? పెళ్ళయి రెండు నెల్లయినా అయిందా. కాలేదనుకుంటాను కదూ! అలా లేచిపోయేది పెళ్ళెందుకు చేసుకుందిట. పెళ్ళికి ముందే లేచిపోయి వుంటే నీ ఒక్క కొంపకే చెడ్డపేరొచ్చేది. మరో కొంప పరువు పోయేది కాదు కదా? అయినా ఇదేం. పొయ్యేకాలం? అయినా ఈ కాలం పిల్లల్ని అతిగా చదివించడంవల్ల వచ్చే నష్టాలిలాగే ఉంటున్నాయి. మా కాలంలో ఏ మెట్రిక్కో పదో క్లాసో చదవగానే మెడొంచి పెళ్ళిచేసి పడేసేవాళ్ళం. నోరు మూసుకొని కాపరాలు చేసుకునేవారు. తెలివితేటలు ఎక్కువయి వచ్చిన పోయేకాలం. ఇది. ఏమిటో కాలం మారిపోయింది. సంసారులంతా ఇలా తయారవుతున్నారు." ఇలా పెద్దా పిన్నా అంతా తలో మాటా కామేశ్వర్రావు దగ్గర అనడంతో నలుగుర్లో తలెత్తుకోలేకుండా ఉన్నాడు. అవమానం భరించలేని కామేశ్వర్రావుకి ఓ రాత్రి గుండెపోటు వచ్చింది. ఇరుగుపొరుగువారు ఆసుపత్రికి తీసుకెళ్ళి చేర్పించారు. దాంతో కామేశ్వరరావుగారి రెండో భార్య కాంతమ్మ గోలగోల పెడుతూ, సవతి కూతుర్ని నానా మాటలూ ఆడుతూ 'నా గతీ, నా పిల్లలగతీ ఏమిటి దేముడా! ఈయనిలా పడ్డారు" అంటూ గగ్గోలు పెట్ట సాగింది.

రోజులు గడిచిపోతున్నాయి. ఈ వార్త కాస్త మరుగున పడుతున్న సమయంలో ఓ రోజు అనుకోకుండా కోర్టు నోటీసు వచ్చింది లావణ్య అత్తారికి.

లావణ్య విడాకులు కోరుతూ భర్తపేరిచ్చిన లాయరు నోటీసది. దాంతో లావణ్య అత్తారు కామేశ్వర్రావుగారింటికి వచ్చి లావణ్య తండ్రిని నానామాటలూ ఆడసాగారు. "నీ కూతురు పెళ్ళయి రెండు నెల్లు తిరక్కుండానే ఎవడితోటో లేచిపోయింది కాక పైగా మాకే ఎదురు నోటీసు పంపిస్తుందా? కులట! మేమేం తక్కువ తిన్నామా? ముప్పుతిప్పలూ పెట్టి, మూడు చెరువుల నీళ్ళు తాగిస్తాం. తప్పు తనలో పెట్టుకుని మేమేదో తప్పు చేసినట్లు నెపం మా మీదకి తోస్తుందా? మేం కూడా దాని అంతు చూస్తాం" అంటూ ఎగరసాగారు.

అసలే అనారోగ్యంతో ఉన్న కామేశ్వర్రావు గారు వీరి మాటలకి మతిపోయినవాడిలా ఏం జవాబివ్వాలో తెలీక స్తబ్దులా ఉండిపోయాడు.

అందర్నీ ఆశ్చర్యపర్చేలా ఓ రోజు తండ్రింటికొచ్చింది లావణ్య. వీధి గుమ్మంలోనే నిలబెట్టి నానామాటలూ ఆడి, తిట్టిపోసింది కాంతమ్మ. లావణ్య ఏమీ మాట్లాడకుండానే తండ్రి పడుకున్న గదిలోకి వెళ్ళింది.

లావణ్య పుట్టిన నాలుగేళ్ళకే తల్లిని పోగొట్టుకుంది. దాంతో లావణ్యని ఎంతో ముద్దుగా పెంచాడు లావణ్య తండ్రి. సవతి తల్లి ఎన్ని మాటలంటున్నా, ఎన్ని బాధలు పెట్టినా తను మాత్రం కూతుర్ని చాలా గారాబంగా చూసుకునేవాడు. నెమ్మదస్తురాలైన లావణ్యకి తండ్రంటే అపారమైన గౌరవం, ప్రేమ. లావణ్య తల్లి పెట్టే బాధల్ని పట్టించుకునేది కాదు. అలాంటి



# సల్మాన్ బర్త్‌డే వేడుకలు!

**బా**లీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్ బర్త్‌డే వేడుకలు డిసెంబర్ 27న ఘనంగా జరిగాయట. ప్రజెంట్ ప్రేయసి కత్రీనాకైఫ్, ఖల్‌నాయక్ సంజయ్‌దత్, అనిల్‌కపూర్, అభిషేక్‌బచ్చన్, రాణీముఖర్జీ, మనీషా కొయిరాలాలు ముఖ్య అతిథులుగా వచ్చిన ఈ ఫంక్షన్‌లోనే కత్రీనాకైఫ్‌తో ఎంగేజ్‌మెంట్ కూడా జరుగుతుందని ముందుగా ప్రచారం జరిగింది. అయితే తన అన్న బర్త్‌డేని ఘనంగా నిర్వహించిన సల్మాన్ చెల్లెలు అల్విరా మాత్రం "అవన్నీ పుకార్లే. అయినా లోపల జరిగిన పార్టీలో ఓ ప్రత్యేకత మాత్రం ఉంది" అంటూ నర్మగర్భంగా మాట్లాడింది. అంటే ఏం జరిగిందంటారు?

తండ్రి తన్ని తప్పక అర్థం చేసుకుంటాడన్న ఉద్దేశ్యంతో తండ్రి దగ్గరికి వెళ్ళింది. కాంతమ్మ మాటల్ని పట్టించుకోకుండానే -

అలాంటి తండ్రి ఈ రోజు కూతుర్ని చూసి ఉగ్రుడైపోయాడు. ఎన్నడూ కూతుర్ని నిందించి ఎరుగని కామేశ్వర్రావుగారు తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టసాగాడు. లావణ్య తిడుతున్న తండ్రిని ఆపి 'నాన్నా నా మాట ఒక్కసారి వింటావా?' అన్నదానికి కామేశ్వర్రావుగారు మరీ రెచ్చిపోయి "ఏమిటి నీ మాట వినేది? పెళ్ళయిన రెండు నెల్లు తిరక్కుండానే ఎవరితోటో లేచిపోయినదాని మాట వినమంటావా? పైగా సిగ్గులేకుండా వాళ్ళకి విడాకులు నోటీసు కూడా పంపిస్తావా? ఏం చూసుకుని ఆ మిడిసిపాటుతనం? అసలంత గారాబంగా పెంచడం నాదే తప్పు. చదువుకుంటానన్నంత చదువు చెప్పించి మంచి ఉద్యోగం వేయించినందుకు నాకు శాస్తి చేస్తావా? అంత మొగుడితో కాపరం ఇష్టం లేనిదానివి, ఎవడినో ప్రేమించినదానివి వాడినే పెళ్ళి చేసుకోమని అడగలేకపోయావా? వాడికే ఇచ్చి చేద్దునుకదా! నీ మాట ఏది కాదన్నానని నా పరువిలా నలుగుర్లో తీశావమ్మా! లేచిపోయింది కాక, మళ్ళీ నా ఇంటికి రావడానికెలా కాళ్ళొచ్చాయి నీకు! నీకెంత ధైర్యం వచ్చిందే. ముందు నా ఎదుటినుంచి బైటికి పో. మళ్ళీ నా కళ్ళెదుట పడకు. మమ్మల్నిలా బ్రతకనీ, నీ వల్ల నాకు గుండెపోటు వచ్చింది. ఊళ్ళో నలుగురూ ఆడే మాటలకి తలెత్తుకోలేక చస్తుంటే ఇప్పుడు నా ఇంటికి నీ రాక ఒకటా తల్లీ. ముందు బైటికి నడు, మళ్ళీ నా గుమ్మం తొక్కకు. మా దృష్టిలో నువ్వెప్పుడో చచ్చావు" అంటూ తండ్రి పెడుతున్న కేకలకి మరేం మాట్లాడకుండా తలొంచుకుని బైటికొచ్చేసింది లావణ్య.

లావణ్య పుట్టింటికి రావడం చూసిన ఇరుగు పొరుగులు చెవులు కొరుక్కోడం మొదలు పెట్టారు. నెమ్మదిగా వచ్చి కాంతమ్మని "లావణ్య వచ్చింది కదూ? మొగుడిని ఎందుకొదిలేసిందిట? ఆ లేవదీసుకుపోయినవాడేమయ్యాడు? ఇంతలోనే వాడికి మోజు తీరిపోయిందా? వదిలేసిపోయుంటాడు. అందుకే దిక్కులేక మళ్ళీ ఇంటికొచ్చిందన్నమాట. అయినా ఎంత ధైర్యం ఇలాంటివాళ్ళ గురించే సామెతలు పుట్టాయి. అయినా ఎంత సిగ్గుమాలింది. అసలు సిగ్గూ, లజ్జా వుంటే అంత ధైర్యంగా అలాంటి పని చేసేదే కాదు! అవునుగానీ వదినా! ఏమిటో కోర్టులో కేసు వేసిందట? వదిలేసిన మొగుడి మీద విడాకుల కోసం నిజమేనా?!" లాంటి ప్రశ్నలతో కాంతమ్మని ఉక్కిరి బిక్కిరి చేస్తుంటే ఒకటికి మరికొన్ని చేర్చి చిలవలు, పలవలతో వాళ్ళతో తందాన తాన పాడసాగింది కాంతమ్మ.

ఇంట్లోంచి కూతుర్ని పొమ్మన్న కామేశ్వర్రావు గారి మనసు మనసులో లేదు. "అతి ముద్దుగా పెంచిన కూతుర్ని, ఎన్నడూ ఒక్క మాట అనని కూతుర్ని తనీనాడు ఇన్ని మాటలాడి పంపించాడు. ఒక్క క్షణం కూతురు చెప్పబోయే విషయమేమిటో విని వుంటే బాగుండేదేమో! భర్తని విడిచేసి వచ్చిన లావణ్య ఒక్కర్తీ ఎందుకొచ్చింది? అయినా ఈ ఊరెప్పుడొచ్చింది? ఎందుకొచ్చింది? లేవదీసుకుపోయినవాడేమయ్యాడు? ఏదో చెప్పబోతే కోపంలో ఆమె మాట వినిపించుకోలేదు. వినుంటే ఏమిటి చెప్పేదో. ఎక్కడికెళ్ళిందో, ఎక్కడుందో తెలిసేది" లాంటి ప్రశ్నలు జోరీగల్లా ముసరసాగాయి. అనాలోచితంగా ఎప్పుడూ కూతురిపట్ల ప్రవర్తించనంత కఠినంగా ప్రవర్తించడం బాధగా వుంది. కానీ ఇప్పుడివన్నీ అనుకొని ప్రయోజనం ఏమిటి? ఆ క్షణంలో ఆవేశంలో కోపం పట్టలేక నానామాటలూ ఆడేశాను" ఇలా ఆలోచిస్తూ తనలో తానే కుమిలిపోసాగాడు.

లావణ్య కోర్టులో వేసిన కేసు నడుస్తోంది. లావణ్య భర్త పురుష్ కోర్టుకి ఈ ఊరు హాజరు కావడం కుదరడం లేదంటూ రాకపోవడం వల్ల కేసు నెమ్మదిగా సాగుతోంది. ఇలా రెండేళ్ళు సాగిన కేసు ముగిసింది.


కోర్టువాళ్ళు పురుష్‌ని ముద్దాయిగా శిక్షించి లావణ్యకి అతని జీతంలోంచి నెలనెలా ఇవ్వవలసిన భరణాన్ని నిర్ణయించి పంపించడంతో పురుష్ తలొంచుకుని బైటికొచ్చి లావణ్యని క్షమార్పణ అడిగాడు.

ఈ కేసు గురించి ఊరంతా మళ్ళీ గుప్‌మంది. జనాలంతా పేపర్లో ఈ కేసు గురించి చదివి ముక్కున వేలేసుకున్నారు. ఊరంతా అనవసరంగా కామేశ్వర్రావుని వెటకారాలాడినందుకు చాలా బాధపడుతూ మళ్ళీ వెళ్ళి క్షమార్పణలు అడగడంతోపాటు, లావణ్య ధైర్యాన్ని పొగుడుతూ పురుష్‌ని నానామాటలూ ఆడుతూ "ఎంత మొండివాడయ్యా ఆ పురుష్‌గాడు. అయినా అతనికి బుద్ధిలేకపోతే అతని తల్లి తండ్రులకన్నా ఉండొద్దూ? చక్కటి పిల్లని, చదువుకున్న పిల్లని, తన కాళ్ళమీద తాను నిలబడ్డ పిల్లనీ ఇలా మోసం చెయ్యొచ్చా? తల్లీ, తండ్రీ కట్నానికాశపడి కొడుక్కి పెళ్ళిచేసి ఉంటారు" లాంటి మాటలతో ఊరడిస్తూ



*లోగిట్లో వెలగాలి భోగి మంటలు!* (చిత్రం : వెల్లటూరి పూర్ణానందశర్మ)

# (గళ్ల) ముడి కట్టండి!



**పజిల్ చేరవలసిన తేదీ**

**17-01-2004**

**అన్ని సమాధానాలు సరిగ్గా రాసిన వారిలో లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి 5 గురికి రూ. 75/- చొప్పున అందచేస్తాము**

## ఆధారాలు:

**కూర్పు : గుమ్మా ప్రసాదరావు**

### అడ్డం

1. దక్షిణాది నది
3. సుఖము కలవాడు
5. ఒక రక్తనాళము
6. వనం మధ్య ఒక అక్షరం చేరిస్తే డోకు
9. ఉనికి
10. యతి ఉన్నందున భాగ్యము
13. పాము పొర
15. కవిత్వం

### నిలువు

2. జీతం
3. కల్లు
4. గాలి
7. పెద్ద నెల
8. శ్రీరాముడు రాతిని ఇలాగ చేశాడు
11. ఉత్తరాది నది
12. సంపూర్ణ కళలుగల చంద్రునితో కూడిన ఆగమనము
14. బుడతలకు అవ్వ పెట్టే అన్నం

ఈ క్రింది కూపన్ పూర్తిచేసి దీనిని మీ జవాబుతో జతపర్చాలి.

పేరు ..............................................

చిరునామా..............................................

..............................................

..............................................

పిన్‌కోడ్ : [ ][ ][ ][ ][ ][ ]

**24-12-2003 (గళ్ళ) 'ముడి కట్టండి'కి లాటరీ పద్ధతిలో ఎంపికైన విజేతలు**

1. వి. ప్రమీలారాణి, ఔరంగాబాద్
2. ఎస్. కృష్ణవేణి, బాలగుడబ
3. ఎం. సత్యనారాయణ, కె. అగ్రహారం
4. జి. మల్లీశ్వరి, టంగుటూరు
5. ఎస్. డానియేలు, విశాఖపట్నం

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ■ | లో | ప | ము | ■ | సొం | తం |
| ఊ | ■ | టి | ■ | బో | టి | ■ |
| పి | ల | క | ■ | ■ | ■ | భా |
| రి | ■ | ■ | రీ | ■ | వం | గ |
| ■ | చే | మం | తి | ■ | ■ | వ |
| రా | ■ | ద | ■ | ఉ | చి | తం |
| చి | మి | డి | న | ■ | క్కు | ■ |

మాటాడుతుంటే కామేశ్వరరావుగారు మాత్రం పశ్చాత్తాపంతో క్రుంగిపోసాగారు. ఆనాడు కూతురింటికొచ్చి "నాన్నా నా మాట వింటావా' అన్నప్పుడు ఒక్కసారి కూతురి మాటలు విని వుంటే పరిణామం ఇంత ఘోరంగా ఉండేది కాదు కదా! అయినా ఊళ్ళో అందరి మాటలూ, పెళ్ళాం మాటలూ విని తొందరపడి కూతుర్ని అనరాని మాటలని పొమ్మన్నానే" అని బాధ పడసాగాడు.

కోర్టువాళ్ళ ద్వారా కూతురి అడ్రస్ తెలుసుకుని లావణ్య వుంటున్న హాస్టల్‌కి వెళ్ళి లావణ్యని కలిశాడు. కూతురికి క్షమార్పణ చెప్పి ఇంటికి రమ్మన్నాడు. పెంచిన ప్రేమకి కరిగి పోయిన లావణ్య తండ్రిని ఎంతో ఆదరించింది.

"ఎలా తెలిసిందమ్మా నీకా విషయం?" అని తండ్రి అడిగినదానికి -

కాపరానికెళ్ళిన తరువాత ఈయన ఆఫీసుకెళ్ళిన మర్నాడు ఇల్లంతా సర్దుతుంటే పుస్తకాల అలమారులో వెనకగా ఓ సంచీలో వున్న కొన్ని కాగితాలు కనపడ్డాయి. ఎర్ర సిరాతో రాసిన కొన్ని అక్షరాలు చదివి నాలో ఆత్రుత పెరిగి లోపల కాగితాలు తీసి చదువుతున్న నాకు కాళ్ళూ చేతులూ చల్లబడసాగాయి. గుండెల్లోంచి పుట్టుకొస్తున్న వణుకుని ఆపుకోలేక వెంటనే ఆ కాగితాల్లో సంతకం చేసిన ఆయనకి ఫోన్‌చేసి అడిగితే ఆ కాగితాల్లో వున్న విషయమంతా నిజమే అన్నాడు. దాంతో ఆ కాగితాలు తీసుకుని అక్కడే వున్న ఓ మహిళా సంస్థకి వెళ్ళి విషయం చెప్పాను. వాళ్ళు ఈ కేసు స్టడీ చేసి 'నిన్నిలా మోసగించిన ఆ మనిషికి బుద్ధి చెప్పాలని' నన్ను ఓ హాస్టల్‌లో చేర్పించి, కేసు వేయించారు.

"తప్పు చేసిన వాళ్ళతో పోరాడే శక్తి నాకు ఉన్నప్పుడు నిన్నెందుకు ఇబ్బంది పెట్టడం?" అని నీకీ విషయం ముందే చెప్పలేదు. అంతకంటే మరేమీ కాదు. ఆయన కేసు వాయిదాలు వేయించుకుని తప్పించుకుని తిరగసాగారు. ఆఖరికి నేను సబ్మిట్ చేసిన కాగితాలని చూసి కోర్టువారు ఈయన్ని డాక్టర్ చేత చేయించిన పరీక్షలలో ఆయన ఎయిడ్స్ పేషెంటని రుజువయింది. ఇంక గతిలేక కోర్టులో తప్పు ఒప్పుకోడంతో కేసు నా పక్షం అయింది. దేముడి దయవల్ల నాకా రోగం అంట లేదు. కారణం ఇల్లు దొరికి వెళ్ళిన మర్నాడే నాకా కాగితాలు దొరకడం, దేశంలో ఇలాంటి మోసగాళ్ళున్నన్నాళ్ళూ ఇలాంటి వ్యాధులు వాళ్ళకే కాకుండా ఇతరులకి కూడా సంక్రమింపజేస్తుంటారు నాన్నా! ఇలాంటి వాళ్ళని అలా వదిలేస్తే నాలాంటి వారిని అనేకమందిని మోసం చేస్తూనే ఉంటారు" అని చెప్తున్న కూతుర్ని చూడలేక సిగ్గుపడుతూ, క్షమార్పణ అడుగుతూ అక్కున చేర్చుకుని కన్నీరు కారుస్తూ బాధపడుతున్న తండ్రిని ఊరడించింది లావణ్య. ☆